క్లుప్తంగా

విద్యార్థులు క్రమశిక్షణతో చదవాలి

ఏన్కూరు: విద్యార్థులు క్రమశిక్షణతో చదవాలని మండల విద్యాశాఖాధికారి దుగ్గిరాల జయరాజ్ కోరారు. మండలంలోని మేడేపల్లి పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకల్లో గురువారం ఆయన పాల్గొన్నారు. అనంతరం దాతల ధరావత్ నీలావతి, నర్సింహారావు, తిరుపతయ్య దంపతులు వితరణ చేసిన స్టీల్ ప్లేట్స్, నోట్‌బుక్స్, పెన్నులను ఆయన పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గంగారత్నం, ఉప సర్పంచ్ దుర్గ, చైర్మన్ సామ్రాజ్యం, ప్రధానోపాధ్యాయుడు ఎస్‌కే అబ్దుల్ మజీద్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్మీ జవాన్లకు సన్మానం



ఆర్మీ జవాన్లను సత్కరిస్తున్న దృశ్యం

వైరా రూరల్: మండలంలోని గొల్లెనపాడు గ్రామానికి చెందిన ఆర్మీ జవాన్లు కంచర్ల ప్రసాద్, కంచర్ల వెంకటేశ్వర్లకు గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని గురువారం సర్పంచ్ కంచర్ల మరియమ్మ ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో రాము, బాబురావు, సెల్వరాజ్, డేవిడ్, ఆదినారాయణ, నరేంద్ర, హేమారావు తదితరులు పాల్గొన్నారు.

పాతపెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి



మాట్లాడుతున్న రామిశెట్టి సుబ్బారావు

సత్తుపల్లిరూరల్: 2004 సంవత్సరం తర్వాత నియామకం పొందిన ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాలకు పాతపెన్షన్ విధానాన్ని అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం డివిజన్ అసోసియేట్ అధ్యక్షుడు రామిశెట్టి సుబ్బారావు ప్రభుత్వాన్ని కోరారు. గురువారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఆర్థిక కారణాలను చూపుతూ పాతపెన్షన్ విధానాన్ని అమలు చేయకపోవటం సమంజసం కాదన్నారు. సమావేశంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షులు వనమారెడ్డి చెంచిరెడ్డి, బద్రుద్దీన్, మధుసూదన్‌రాజు, నాగేశ్వరరావు, బాబు, అప్పారావు, శరత్, యోగానందం, సాంబశివరెడ్డి, కృష్ణయ్య, వాణి, కుమారి, కమల పాల్గొన్నారు.

ట్రైసైకిల్ అందజేత

కొణిజర్ల: మండలంలోని చిన్నగోపతిలో కోలా మునెయ్య అనే దివ్యాంగుడికి పారా లీగల్ వాలంటీర్ కోయిన్ని శంకర్‌రావు ట్రైసైకిల్ అందజేశారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ జిల్లా మహేష్, ఎంపీటీసీ సభ్యుడు బూర ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి తాళ్లూరి భార్గవిల చేతుల మీదుగా దివ్యాంగుడికి అందచారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జీడయ్య, హెచ్‌ఎం సీతారామరావు, వార్డు సభ్యులు, స్థానిక పెద్దలు పాల్గొన్నారు.

అంకితభావంతో పనిచేస్తే ఆర్టీసీకి లాభాలు



ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు అందజేస్తున్న డీఎం

సత్తుపల్లిటౌన్: ఉద్యోగులందరూ అంకిభావంతో పనిచేస్తే ఆర్టీసీ లాభాల బాటలో పయనిస్తుందని సత్తుపల్లి ఆర్టీసీ డీఎం యు.రాజ్యలక్ష్మి తెలిపారు. డిపోలో ఈ త్రైమాసికంలో అత్యధిక ఆదాయం, డీజిల్ పొదుపు, కేఎంఎల్ సాధించిన ఉద్యోగులకు గురువారం ఆమె ప్రశంసాపత్రాలు అందించారు. అలాగే, అంతర్జాతీయ కరాటే పోటీల్లో మూడు పతకాలు సాధించిన కండక్టర్ జి.బాలస్వామిని సత్కరించారు. అసిస్టెంట్ మేనేజర్ విజయశ్రీ, ఏఎంఎఫ్ నారాయణతో పాటు శ్రీనివాసరావు, సుబ్బారావు, రేణుక, కిరణ్‌బాబు పాల్గొన్నారు.

సేవలకు పురస్కారం

వైరా: వైరాకు చెందిన ప్రముఖ ఆస్ట్రాలజర్ డాక్టర్ గుండు హరికిషోర్ సేవలకు గాను చేయూత సోషల్ సర్వీసెస్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకుడు చెన్నారావు అంబేడ్కర్ పురస్కారాన్ని అందజేశారు. గురువారం రాజమండ్రి రోటరీ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో రాజమండ్రి మేయర్ షర్మిలరెడ్డి చేతుల మీదుగా ఈ అవార్డును అందించడం జరిగింది.



అంబేడ్కర్ పురస్కారాన్ని అందుకుంటున్న డాక్టర్ హరికిషోర్

రెపరెపలాడిన త్రివర్ణ పతాకం

74వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా గురువారం త్రివర్ణ పతాకం రెపరెపలాడింది. పలు ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో, విద్యాలయాల్లో జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. అధికారులు, ప్రజాప్రతినిధులతో పాటు పలు సంఘాల నాయకులు జాతీయ గీతాన్ని ఆలపించి జెండా వందనం చేశారు. అనంతరం మహాత్మాగాంధీ, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. భారత రాజ్యాంగ గొప్పతనాన్ని తెలిపారు. రాజ్యాంగాన్ని గౌరవిద్దామని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా స్వీట్లు పంపిణీ చేశారు. పలు చోట్ల ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.

– సాక్షి నెట్‌వర్క్



మధిర: ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జాతీయ జెండాకు వందనం చేస్తున్న సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క



వైరా: ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే రాములునాయక్



సత్తుపల్లి: సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహం వద్ద బీజేపీ పార్లమెంట్ కన్వీనర్ రామలింగేశ్వరరావు



కల్లూరు: ఆర్డీఓ కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న ఆర్డీఓ సూర్యనారాయణ



తల్లాడ: తహసీల్‌లో జాతీయ పతాకాన్ని ఎగురవేస్తున్న తహసీల్దార్ శ్రీలత



చింతకాని: తహసీల్దార్ కార్యాలయంలో.. జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్ మంగీలాల్



వేంసూరు: ఎంపీడీఓ కార్యాలయంలో..



సత్తుపల్లిటౌన్: వందడుగుల జెండా ఆవిష్కరణలో ఏసీపీ వెంకటేష్, మున్సిపల్ చైర్మన్ మహేష్



పెనుబల్లి : తహసీల్‌లో జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్ రమాదేవి



ముదిగొండ: జెండాకు వందనం చేస్తున్న ఎంపీపీ హరిప్రసాద్, సర్పంచ్ లక్ష్మి



వైరారూరల్: మండల పరిషత్ కార్యాలయంలో.. జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీపీ పావని, తదితరులు



ఏన్కూరు: జెండాకు వందనం చేస్తున్న తహసీల్దార్ ఎస్‌కే ఖాసీమ్



కొణిజర్లలో జాతీయ జెండాకు వందనం చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు



ఎర్రుపాలెంలో జెండాకు వందనం చేస్తున్న ఎంపీడీఓ శ్రీనివాసరావు, తదితరులు



కారేపల్లి సొసైటీ కార్యాలయంలో..



బోనకల్: తహసీల్దార్ కార్యాలయంలో..



కల్లూరురూరల్: మండల పరిషత్ కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీడీఓ రవికుమార్



సత్తుపల్లిరూరల్: గంగారం బెటాలియన్‌లో జెండా ఎగురవేస్తున్న కమాండెంట్ సయ్యద్ జామీల్‌బాషా

కాంగ్రెస్ బలోపేతమే లక్ష్యం..



సత్తుపల్లి : యాత్రను లాంఛనంగా ప్రారంభిస్తున్న మాజీ మంత్రి చంద్రశేఖర్



వైరా : సోమవరంలో యాత్ర పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

సత్తుపల్లి: ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర స్ఫూర్తితో పార్టీ బలోపేతమే లక్ష్యంగా హాత్‌సే హాత్ జోడో యాత్ర చేపడుతున్నట్లు మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ తెలిపారు. సత్తుపల్లిలో గురువారం ఆయన యాత్రను లాంఛనంగా ప్రారంభించారు. వచ్చే నెల 6వ తేదీ నుంచి నియోజకవర్గంలోని 145 గ్రామాల్లో గడప గడపకు వెళ్లేలా యాత్ర సాగుతుందని తెలిపారు. కాగా, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరి వల్ల నిరుపేదలు, రైతులు, బడుగు, బలహీనవర్గాల జీవితాలు దుర్భరమయ్యాయని పేర్కొన్నారు. అనంతరం ఎం.డీ.మున్వర్ హుస్సేన్, ఎండీ.ఫయాజ్, నన్నేబాబు తదితరులు చంద్రశేఖర్ సమక్షాన కాంగ్రెస్‌లో చేరారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ మండల, పట్టణ అధ్యక్షులు శివవేణు, కొత్రపాటి సాల్మన్‌రాజు, నాయకులు గోళ్ల అప్పారావు, రాయల కోటేశ్వరరావు, కుమారి తదితరులు పాల్గొన్నారు. కాగా, ఇంకో కార్యక్రమంలో హాత్ సే హాత్ జోడో అభియాన్ యాత్ర పోస్టర్లను టీపీసీసీ అధికార ప్రతినిధి కోటూరి మానవతారాయ్ ఆవిష్కరించారు. వచ్చేనెల 3నుంచి సత్తుపల్లి మండలం రామానగరంలో వచ్చే నెల 3న యాత్ర ప్రారంభిస్తామని తెలిపారు. నాయకులు నున్నా రామకృష్ణ, రావి నాగేశ్వరరావు, గాదె చెన్నారావు, దండు యోహాన్, కృష్ణ, పుచ్చకాయల రవి పాల్గొన్నారు.

వైరా: ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రకు సంఘీభావంగా హాత్ సే హాత్ జోడ్ యాత్రను వైరా మున్సిపాలిటీ పరిధి సోమవరంలో డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ గురువారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించేందుకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. టీపీసీసీ సభ్యుడు మాళోత్ రాందాస్ నాయక్, నాయకులు రాయల నాగేశ్వరరావు, పుచ్చకాయల వీరభద్రం, శీలం వెంకటనర్సిరెడ్డి, ఏదునూరి సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

ముత్యాలమ్మ విగ్రహ ప్రతిష్ఠ

వైరారూరల్: మండలంలోని ముసలిమడుగు గ్రామంలో గురువారం ముత్యాలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు సేకరించారు. అనంతరం ముత్యాలమ్మ ఆలయం వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని, మాలోత్ రాందాస్ నాయక్ ప్రారంభించారు. విగ్రహ దాతలు సర్పంచ్ సుధారాణి, మాజీ సర్పంచ్ కరుణాకర్, మాలతి, కృష్ణారావులను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కనకదుర్గ, ఎస్సై శాఖమూరి వీరప్రసాద్, ఆలయ కమిటీ సభ్యులు గోపయ్య, నరసింహారావు, నాగేశ్వరరావు, రామకృష్ణ, శ్రీనివాస్, నర్సిరెడ్డి, రాంబాబు, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.



ముత్యాలమ్మ తల్లి విగ్రహాన్ని ప్రతిష్ఠిస్తున్న దృశ్యం

పట్టణంలో ఎమ్మెల్యే సండ్ర పర్యటన



ప్రియాంక - ఫణీంద్రల నిశ్చితార్థ వేడుకలో ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, తదితరులు

సత్తుపల్లి: సత్తుపల్లి పట్టణంలో ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య పర్యటించారు. ఈ సందర్భంగా పలువురిని పరామర్శించారు. ఈ సందర్భంగా పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త బచ్చు శ్రీనివాసరావు – మీనా కుమారి దంపతుల కుమార్తె ప్రియాంకకు ఫణీంద్రతో స్థానిక ఎంఆర్ గార్డెన్‌లో గురువారం జరిగిన నిశ్చయతాంబూలాల వేడుకకు ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య హాజరై ఆశీర్వదించారు. అదేవిధంగా అశ్వారావుపేట ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు, మాజీ మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, సంభాని చంద్రశేఖర్, టీపీసీసీ అధికార ప్రతినిధి కోటూరి మానవతారాయ్ తదితర ప్రముఖులు హాజరై ఆశీర్వదించారు.

విగ్రహ ప్రతిష్ఠా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే..

పెనుబల్లి : మండలంలోని ముత్తగూడెంలో ఆంజనేయస్వామి, ముత్యాలమ్మ తల్లి, శివుని విగ్రహాల ప్రతిష్ఠా కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. గురువారం ముత్తగూడెంలో 35 అడుగుల ఆంజనేయస్వామి విగ్రహం, ముత్యాలమ్మ తల్లి విగ్రహం, శివుని దేవతామూర్తుల విగ్రహాల ప్రతిష్ఠా కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామంలోని ప్రజలంతా ఈ కార్యక్రమంలో పాల్గొని దేవతా మూర్తుల ఆశీస్సులు పొందారు. కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ హయాంలో ఆర్‌ఎంపీలకు గుర్తింపు

మధిర: దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ఆర్‌ఎంపీలు, పీఎంపీలకు మంచి గుర్తింపు ఉండేదని గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు బొమ్మినేని కొండలరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి బోయినపల్లి శ్రీనివాసరావు, కోశాధికారి హుసన్ తెలిపారు. తెలంగాణ గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గురువారం మధిర క్యాంప్ కార్యాలయంలో భట్టిని కలిశారు. వైఎస్సార్ హయంలో ప్రవేశపెట్టిన గ్రామీణ వైద్యుల శిక్షణ కార్యక్రమాన్ని యథావిధిగా కొనసాగించాలన్నారు. వినతి అందజేసిన వారిలో గోపి, రామారావు, వెంకటేశ్వర్లు, మూర్తి, నాగేశ్వరరావు, పుల్లారెడ్డి, సైదులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు

వైరా రూరల్: మండలంలోని గరికపాడు జెడ్పీహెచ్‌ఎస్‌లో పదిలో ప్రతిభ చూపిన బాణాల శృతికి రూ.5 వేలు, గోసు అనూషకు రూ.3,500 లను ఖమ్మం కోరమండల్ ఫెర్టిలైజర్స్ బాధ్యులు నగదు ప్రోత్సాహకాలతో పాటు విద్యార్థులకు వాటర్ బాటిల్స్‌ను పంపిణీ చేశారు. సర్పంచ్ ఏలీషా, హెచ్‌ఎం శ్రీనివాసరావు, ఏస్ఎంసీ చైర్‌పర్సన్ సైదమ్మ పాల్గొన్నారు.

బహుమతులు అందజేత

కల్లూరు రూరల్: గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మాజీ ఎమ్మెల్యే కట్టా వెంకటనర్సయ్య జ్ఞాపకార్థం చిన్నకోరుకొండి జెడ్పీ హైస్కూల్‌లో తాళ్లేరు ప్రాథమిక, పోచారం ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహించిన క్రీడా పోటీల్లో విజేతలకు కల్లూరు జెడ్పీటీసీ సభ్యుడు కట్టా అజయ్‌కుమార్ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పోచవరం సొసైటీ చైర్మన్ అంజయ్య, సర్పంచ్‌లు సుబ్బారావు, నామా రాధమ్మ, సండ్ర అన్నపూర్ణ, ఎంపీటీసీ మేరమ్మ, బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాసరావు, బారిస్టర్, సుబ్బారావు పాల్గొన్నారు.

పలువురికి వాసవీ క్లబ్ నిర్వాహకుల సత్కారం

ఎర్రుపాలెం: మండలంలోని బనిగండ్లపాడు గ్రామానికి చెందిన ఆర్గానిక్ వరి పండించే రైతు లక్కిరెడ్డి అప్పిరెడ్డి, ఉత్తమ పారిశుద్ధ్య కార్మికురాలు దేవరకొండ ఈశ్వరమ్మ(ఎర్రుపాలెం పంచాయతీ), ఇటీవల గవర్నర్ చేతుల మీదుగా అవార్డు పొందిన విద్యార్థిని చాముండేశ్వరీలను గురువారం స్థానిక ఎస్‌జేకేఎం కళాశాలలో వాసవీ క్లబ్ నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు దొడ్డా అశోక్‌కుమార్ మాట్లాడుతూ.. పలు రంగాల్లో నిష్ణాతులైన వారిని వాసవీ క్లబ్ గుర్తిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దేవరకొండ శిరీష, సర్పంచ్ అప్పారావు, ఆర్యవైశ్యుల సంఘం జిల్లా అధ్యక్షుడు సూరి, వాసవీ క్లబ్ కో–ఆర్డినేటర్ పరమేశ్వరరావు, ఉపాధ్యక్షుడు నర్సింహారావు, సెక్రటరీ అప్పారావు, కళాశాల డైరెక్టర్ సత్యనారయణరెడ్డి తదితరులున్నారు.

సత్తెమ్మగుడి ఆవరణలో పిల్లర్లు ధ్వంసం

సత్తుపల్లిరూరల్: కిష్టారం సమీపంలోని శ్రీసత్తెమ్మతల్లి ఆలయం వద్ద నిర్మించిన నాలుగు పిల్లర్లను గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. దీంతో తమ కులదైవాన్ని కించపరిచారని గిరిజనులు ఆరోపించారు. సత్తుపల్లి మండలం కిష్టారం–చెరుకుపల్లి అటవీ ప్రాంతంలో చింతచెట్టు కింద వెలసిన శ్రీసత్తెమ్మతల్లిని గిరిజనులు కొలుస్తుండగా, ఏటా తిరునాళ్లు నిర్వహిస్తారు. కొన్నేళ్ల క్రితం చింతచెట్టు తొలగించి వెనుకభాగంలో ఆలయాన్ని నిర్మించగా, అమ్మవారు వెలసిన స్థలంలో రేకుల షెడ్డు నిర్మాణానికి పిల్లర్లు వేశారు. ఈ క్రమంలో అటవీశాఖాధికారి చెన్నకేశవరెడ్డి మాట్లాడేందుకు రావాలని సూచించగా, శుక్రవారం వస్తామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఇంతలోనే గురువారం ఉదయం వరకు పిల్లర్లు ధ్వంసమైనట్లు గుర్తించారు. ఈమేరకు బాధ్యులను గుర్తించి చర్యలు తీసుకోవాలని ఉప సర్పంచ్ కొలపనేని ధనుంజయ్, ఎంపీటీసీ ఇరపా కృష్ణారావు, ఆలయ కమిటీ సభ్యులు నరుకుళ్ల అప్పారావు, గుడ్ల శంకర్‌రావు, సూర్యనారాయణ, ఇరపా జగదీష్ తదితరులు కోరారు.

క్రీడలతో మానసికోల్లాసం



బహుమతులు అందిస్తున్న సీనియర్ సివిల్ జడ్జి అరుణకుమారి, జడ్జి శ్రావణస్వాతి

సత్తుపల్లిటౌన్: విధి నిర్వహణలో ఒత్తిడితో ఉండే ఉద్యోగులు, న్యాయవాదులు క్రీడలతో మానసిక ఉల్లాసం లభిస్తుందని సత్తుపల్లి సీనియర్ సివిల్ జడ్జి పి.అరుణకుమారి అన్నారు. సత్తుపల్లి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడా పోటీల్లో గెలుపొందిన విజేతలకు గురువారం సీనియర్ సివిల్ జడ్జి పి.అరుణకుమారి, జూనియర్ సివిల్ జడ్జి శ్రావణస్వాతి బహుమతులు అందించారు. అనంతరం సీనియర్ న్యాయవాదులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో బార్ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్, సెకండ్‌క్లాస్ మెజిస్ట్రేట్ జె.గోపాలరావు, న్యాయవాదులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

అక్కమ్మకు సంభాని నివాళి..

కల్లూరు రూరల్: మండలంలోని దారుక బంజర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు భూదాటి నారపరెడ్డి మేనత్త లంకెల అక్కమ్మ దశదిశ కార్యక్రమానికి గురువారం టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షుడు సంభాని చంద్రశేఖర్ హాజరైనారు. ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు బైరెడ్డి మనోహర్ రెడ్డి, మండలపార్టీ అధ్యక్షుడు దుర్గా ప్రసాద్, కిరణ్, నారపరెడ్డి, నరేంద్ర, నామామురళి పాల్గొన్నారు.

ధ్వజస్తంభం ఊరేగింపు

మధిర: పట్టణంలోని వైరా నది సమీపంలో వేంచేసి ఉన్న శ్రీ మృత్యుంజయ స్వామి ఆలయంలో ఈ నెల 5న ధ్వజస్తంభ ప్రతిష్ఠా కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ధ్వజస్తంభాన్ని గురువారం మధిర పట్టణ పురవీధుల్లో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ నాగేశ్వరరావు, అర్చకులు సత్యనారాయణ శర్మ, ఆలయ కమిటీ ధర్మకర్తలు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం..

గుండె ఆపరేషన్‌కు రూ.15 వేలు, చర్చి వార్షికోత్సవానికి రూ.20 వేలు..



బాధితురాలికి నగదును అందజేస్తున్న మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి

తల్లాడ: మండలంలోని మల్లవరం గ్రామానికి చెందిన దారావత్ సిరి గుండె శస్త్ర చికిత్స నిమిత్తం రూ.15 వేలు, తల్లాడ లూర్దుమాతా చర్చి సిల్వర్ జూబ్లీ ఉత్సవాలకు రూ.20 వేలను ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి అందజేశారు. కార్యక్రమంలో నాయకులు వెంకటేశ్వర్లు, లక్ష్మీరెడ్డి, నరసింహారావు, ప్రసాద్, వెంకటేశ్వర్లు, దోనేష్ పాల్గొన్నారు.

ముదిగొండ: ముదిగొండ సొసైటీ కార్యాలయంలో స్వీపరుగా పని చేస్తున్న చింతమల్ల రాంబాయికి గురువారం స్థానిక కార్యాలయంలో సొసైటీ చైర్మన్ తుపాకుల యలగొండస్వామి, డైరెక్టర్ ఉన్నం పూర్ణ చందర్‌రావులు రూ.5వేలు ఆర్థిక సాయం చేశారు. స్వీపర్‌గా పనిచేస్తున్న రాంబాయి ఇటీవల డాబాపై నుంచి పడి గాయలుకావడంతో ఆమెకు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షుడు బట్టు పురుషోత్తం, డైరెక్టర్లు ప్రదీప్త బాబు, శ్రీనివాసరావు, సీఈఓ వెంకటరత్నం, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా వసంత పంచమి వేడుకలు

సత్తుపల్లిటౌన్: సత్తుపల్లిలోని శ్రీజ్ఞానసరస్వతీదేవి ఆలయం వసంతపంచమి సందర్భంగా గురువారం తెలుగు రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులతో కిక్కిరిసి పోయింది. సరస్వతీదేవి పుట్టినరోజు శ్రీపంచమి సందర్భంగా తెల్లవారుజాము నుంచే ఆలయంలో చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసాలు, సరస్వతీదేవి పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. కార్యక్రమంలో అర్చకులు కిషోర్‌శర్మ, సంతోష్‌శర్మ, నిర్వాహకులు కొడిమెల అప్పారావు, వినోదరావు, నాభూషణం, ఎంఎస్ఆర్ శర్మ, శ్రీనివాసరావు, నర్సింహారావు, పుల్లారావు, జగన్మోహన్‌రావు పాల్గొన్నారు.



భక్తులతో కిక్కిరిసిన సత్తుపల్లి జ్ఞాన సరస్వతీదేవి ఆలయం